

2లో

## పాఠశాల ఆవరణలో కుప్పలుగా చెత్త

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd



2లో

## రేవంత్ రెడ్డి, నేను ఒకే స్కూల్‌లో చదువుకున్నాం

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 47 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 05 రూ - 03/- శుక్రవారం 16 ఫిబ్రవరి 2024




# త్వరలో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేస్తాం: సిఎం రేవంత్



**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్)**

కాంగ్రెస్ గెలుపులో నిరుద్యోగుల కృషి మరువలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నూతనంగా ఎంపికైన 2వేల మంది గురుకుల టీచర్స్, లైబ్రేరియన్ల అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం కొట్లాడారని.. ఎంతో మంది విద్యార్థులు అమరులయ్యారని చెప్పారు.గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను చేపట్టకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని సిఎం విమర్శించారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి.. కొత్త బోర్డును నిమమించామని తెలిపారు. ఉద్యోగాల భర్తీపై మా ప్రభుత్వం దృష్టి పెట్టిందని.. త్వరలోనే గ్రూప్ 1 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన 70 రోజుల్లోనే 25వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ఒక రైతు బిడ్డ ముఖ్యమంత్రి అయితే..కెసిఆర్ తట్టుకోలేకపోతున్నాడని రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు.

## వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్ ప్రవేశపెట్టాం: డిప్యూటీ సిఎం భట్టి



**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్)** :పథకాలు, హామీల మేరకు వాస్తవ బడ్జెట్ ను రూపొందించామని డిప్యూటీ సీఎం, ఆర్థికశాఖ మంత్రి చెప్పారు. గురు వారం అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పై భట్టి విక్రమార్క సమాదానమిస్తూ ప్రసంగించారు.బడ్జెట్ కేటాయింపుల్లో సమన్యాయంతో సామాజికన్యాయం చేశామని భట్టి చెప్పారు. గతంలో తెలంగాణ బడ్జెట్ రూ.3 లక్షల కోట్లుగా ప్రవేశపెట్టారని.. ఏటా 20శాతం బడ్జెట్ పెంచుకుంటూ పోయారన్నారు. బడ్జెట్ లో కేటాయింపుల తప్ప, నిధులు ఖర్చు చేయలేదన్నారు. ఈసారి బడ్జెట్ రూ.2.75లక్షల కోట్లుగా ప్రవేశపెట్టామని.. ఈసారి బడ్జెట్ తగ్గిస్తున్నారని చాలా మందికి అడిగారని.. బడ్జెట్ ప్రకారమే ఆదాయం, వ్యయం ఉండాలని మా ఆలోచనని తెలిపారు. బడ్జెట్ కేటాయింపులు, వ్యయానికి 5శాతం మించి తేడా లేకుండా చూడాలన్నారు. తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయని అసమానతలను బడ్జెట్ ద్వారా తొలిగించేందుకు కృషి చేశామని ఆయన చెప్పారు.

# గత తొమ్మిదేళ్లలో రూ. 30 వేల కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు చేశాం

### - కొమురవెల్లి రైల్వే స్టేషన్ హాల్ట్ శంకుస్థాపనలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్)** : తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిదేళ్లలో దాదాపు రూ.30 వేల కోట్ల వ్యయంతో రైల్వే అభివృద్ధి పనులు చేశామని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్లలో రద్దీని తగ్గించేందుకు హైదరాబాద్ చుట్టూ త్వరలో ' ఔటర్ రింగ్ ' రైలు రహదారిని నిర్మిస్తామని చెప్పారు. రైలు ప్రయాణాన్ని అత్యంత సౌకర్యవంతంగా, ప్రయాణీకులకు సౌకర్యాన్ని కల్పించే దిశలో ఔట్ రింగ్ రైలు ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ మేరకు గురువారం కొమురవెల్లి (హాల్ట్) రైల్వే స్టేషన్ నిర్మాణానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి మోహన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరుకాగా సిద్దిపేట జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ వి.రోజా రాధాకృష్ణ శర్మ, పార్లమెంటు సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ , మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ , మాజీ ఎంఎల్‌ఏ రఘునందన్ రావు , దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ , హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, ఇతర రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జి. కిషన్రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి (హాల్ట్) స్టేషన్ వల్ల మల్లికార్జున స్వామి ఆశీస్సులు పొందేందుకు ప్రతిరోజూ కొమురవెల్లికి వచ్చే వేలాది మంది యాత్రికులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చడంలో సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కొమురవెల్లి స్టేషన్ మనోహరాబాద్ – కొత్తపల్లి నూతన రైల్వే లైన్ వస్తుందని, ఇటీవలే మన ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రాజెక్టులో కొంత భాగమైన మనోహరాబాద్ – సిద్దిపేటను జాతికి అంకితం చేశారని ఆయన తెలియజేశారు. కొమురవెల్లి గ్రామానికి రాకపోకలు సాగించే ప్రజలకు రైలు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంతోపాటు, ప్రయాణీకులకు అవసరమైన సౌకర్యాలైన ఎత్తైన ప్లాట్ ఫారమ్, ఆలయ నిర్మాణ శైలితో కూడిన స్టేషన్ భవనం, టిక్కెట్ బుకింగ్ కౌంటర్, వైఫై సౌకర్యం వెయిటింగ్ హాల్ వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని కిషన్ రెడ్డి తెలియజేశారు. దీనితోపాటు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైలు మౌలిక సదుపాయాల మెరుగుదలకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం లోని సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్లు తదితర 40 రైల్వేస్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అన్ని స్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి

వివరాలు 2లో


# మాకు కొట్లాట కొత్తేమీ కాదు: కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్)** :తమకు కొట్లాట కొత్తేమీ కాదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ లో ట్వీట్ చేశారు. గతంలో ఇదే రోడ్ల మీద ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఉద్యమం చేశామని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి కెటిఆర్ ఉందని తెలిపారు. మంగళవారం అసెంబ్లీ బయటక కూర్చొని కెటిఆర్, తన సహచర ఎంఎల్‌ఎలతో కలిసి నిరసన తెలిపిన విషయం తెలిసిందే.

## అసెంబ్లీలో సెల్‌ఫోన్లు, వీడియోలు ప్రదర్శించరాదు

### - కీలక ప్రకటన చేసిన స్పీకర్



**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. చైర్ అనుమతి లేకుండా శాసనసభలో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాల వీడియోలు పదర్శించరాదని స్పీకర్ గడ్డం ప్రసాద్ రూలింగ్ ఇచ్చారు. గురువారం శాసనసభ సమావేశాలు ప్రారంభం కాగానే స్పీకర్ పలు అంశాలపై కీలక ప్రకటన చేశారు. అసెంబ్లీ నడుస్తుండగా మీడియా పాయింట్ వద్ద సభ్యులు మాట్లాడవద్దన్నారు. బ్రేక్ టైం లేదా సభ వాయిదా తరువాతే సభ్యులు మీడియా పాయింట్ వద్ద మాట్లాడాలన్నారు. శాసన సభలో భారతీయ జనతాపార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఏలేటి మహేశ్వర రెడ్డిని ప్రకటించారు.అనంతరం ప్రభుత్వం శాసనసభలో కాగ్ నివే దికను ప్రవేశపెట్టింది. అందులో నీటిపారుదల శాఖకు సబంధించి కాళేశ్వరం ప్రాజెక్టు, పంచాయతీరాజ్ ,రెవెన్యూ ,ఫైనాన్స్ రిపోర్టులను టేబుల్ చేసింది.

## కాళేశ్వరంలో ఆ ఖర్చుకు ప్రయోజనం లేకుండా పోయింది: కాగ్




**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కాళేశ్వరం వ్యయం భారీగా పెరిగినప్పటికి ఎక్కువ ప్రయోజనం లేకుంగా పోయిందని కాగ్ వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వం కాగ్ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశ పెట్టింది. విద్యుత్ వినియోగానికి ఏటా రూ.3555 అదనపు వ్యయం పెరిగిందని, రీ ఇంజినీరింగ్, మార్పుల వల్ల అప్పటికే చేసిన కొన్ని పనులు నిరర్థకమయ్యాయని వివరించారు. రీ ఇంజినీరింగ్, మార్పుల వల్ల రూ.765 కోట్ల నష్టం వాటిల్లిందని, పనుల అప్పగింతలో నీటి పారుదల అనుచిత తొందరపాటు ప్రదర్శించిందని కాగ్ మండిపడింది. డిపిఆర్ ఆమోదానికి ముందే రూ.25 వేల కోట్ల విలువైన 17 పనులు అప్పగించారని, డిపిఆర్ ఆమోదం తరువాత కూడా ప్రాజెక్టు పనుల్లో మార్పులు చేశారని, అవసరం లేకున్నా కాళేశ్వరం మూడో టిఎంసి పనులు చేపట్టారని, అదనపు టిఎంసి వల్ల రూ.25 వేల కోట్ల అదనపు వ్యయం గుర్తించామని కాగ్ ప్రకటించింది. సాగునీటి మూలధనం వ్యయం ఒక్కో ఎకరానికి రూ.6.42 లక్షలు అవుతుందని, ప్రాజెక్టు ప్రయోజన, వ్యయ నిష్పత్తి 1:51గా అంచనా వేశామని, ప్రాజెక్టు ప్రయోజన వ్యయ నిష్పతి 0.75గా తేలుతోందని, మరింత తగ్గే అవకాశం ఉందని, లోతైన భూకంప సంబంధిత అధ్యయనాలు చేయకుండానే మల్లన్న సాగర్ నిర్మించారని కాగ్ తప్పుపట్టింది.

## బంజారాల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం: రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** చదువులను తండాలకు తీసుకెళ్లే బాధ్యత ప్రభుత్వానిదని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బంజారాభవన్‌లో సంత్ సేవాలాల్ 285వ జయంతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. బంజారాల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, సేవాలాల్ జయంతిని ఆప్షనల్ హాలిడేగా ప్రకటిస్తున్నామని, సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రెండు కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు. తండాలలో ఎటువంటి సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుక రావాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడి 70 రోజులైనా ఏ ఒక్క రోజు తాము సెలవు తీసుకోలేదని, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ విగ్రహం పెట్టడం సరికాదు: కవిత



**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సచివాలయంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఎంఎల్‌సి కవిత డిమాండ్ చేశారు. సచివాలయం ప్రాంగణంలో రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుపై ఎంఎల్‌సి కవిత అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయం సభలో లేవనెత్తడానికి మండలి చైర్మన్ అనుమతి ఇవ్వాలని కవిత కోరారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం సరికాదని సూచించారు. దేశానికి చేసిన సేవల రీత్యా రాజీవ్‌గాంధీ పట్ల తమకు గౌరవం ఉందని, రాష్ట్రానికి తెలంగాణ తల్లి అత్యంత ముఖ్యమని కవిత తెలియజేశారు. సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించి తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని డిమాండ్ చేశారు.

### పాఠశాల ఆవరణలో
## కుప్పలుగా చెత్త

**- పట్టించుకోని మునిసిపాలిటీ శానిటేషన్ సిబ్బంది**

**- ప్లాస్టిక్ కవర్ల పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న చిన్నారులు**

**పరకాల, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణం లోని హుజురాబాద్ రోడ్ బిట్స్ పాఠశాల ఎదురుగా కుప్పలు కుప్పలుగా చెత్త పోయడం దానిని మునిసిపాలిటీ సిబ్బంది తగులబెట్టడం వల్ల పాఠశాల విద్యార్థిని విద్యార్థులుఆ పొగతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలు పాఠశాల ఎదురుగా చెత్త పోసేది ఎవరు ఒకవేళ పాఠశాల వాళ్లే అయితే మునిసిపల్ సిబ్బంది ఏం చేస్తున్నారు. పట్టణం అవతల పోయాల్సిన చెత్త మరుగున పడుతుంటే శానిటేషన్ శాఖ వాళ్ళు ఎందుకు పట్టించుకోకుండా ఉంటున్నారు. ఇప్పుడు ప్లాస్టిక్ కవర్లు ,చెత్త కాలబెట్టడం వల్ల వచ్చే వాయువు లు పాఠశాల లోని చిన్న పిల్లలు అస్వస్థతకు గురి అయ్యే ప్రమాదం ఉంది. అది కాకుండా పక్కనే పెట్రోల్ బంక్ ఉన్నది. ఇది ఇంకా చాలా ప్రమాదం అని తెలిసినా ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పాఠశాల ఎదురుగా చెత్త పోయకుండా మునిసిపల్ సిబ్బంది చూడాలని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.



# రేవంత్ రెడ్డి, నేను ఒకే స్కూల్‌లో చదువుకున్నాం

**- ఆయన సిఎంగా ఉండాలని కోరుకుంటాను**
**- రేవంత్‌కు మా నుంచి ఎలాంటి ఇబ్బంది ఉండదు**
**- రేవంత్ సాబ్ బిఆర్ఎస్ నుంచి ఏ ఇబ్బంది ఉండదు**
**- కానీ సొంత పార్టీ నేతలతో మాత్రం ఆయన చాలా జాగ్రత్తగా ఉండాలి - అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి - బిఆర్ఎస్ పార్టీది ప్రతిపక్షం కాదని, ఫ్రస్టేషన్ పక్షం అన్నమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను ఒకే స్కూల్‌లో చదువుకున్నామని, తాను సీనియర్ అయితే, రేవంత్‌రెడ్డి జూనియర్ స్టూడెంట్ అని బిఆర్ఎస్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో భాగంగా గురువారం బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఈ క్రమంలో బిఆర్ఎస్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్న కడియం, సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ పార్టీ నుంచి ఏ రకమైన ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. ఎటొచ్చి సొంత పార్టీ నేతలతో మాత్రం ఆయన చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అంతకుముందు కడియం శ్రీహరి బడ్జెట్ గురించి మాట్లాడుతూ, గతేడాది ద్రవ్యలోటు రూ.33 వేల కోట్లుగా ఉందని, కానీ ఈసారి బడ్జెట్‌లో ద్రవ్యలోటు భారీగా కనబడుతోందని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఎలా భర్తీ చేస్తారో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం పూర్తి చేసిన నియామకాలు తమవిగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కెసిఆర్ హయాంలో నోటిఫికేషన్ వేసి, పరీక్షలు నిర్వహించిన ఉద్యోగాలను తామే ఇచ్చినట్లు కొత్త ప్రభుత్వం చెబుతోందని దుయ్యబట్టారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం వల్ల తాము నియామక పత్రాలు ఇవ్వలేకపోయామని తెలిపారు. ప్రజల తీర్పుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, గత సర్కార్ ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నట్లు చెప్పుకోవడం ఏ మాత్రం బాగోలేదని చెప్పారు.- గత ప్రభుత్వం నాటి నోటిఫికేషన్లు కాకుండా కొత్తగా 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్ కుదించుకున్నామని, కాంగ్రెస్ హామీల అమలుకు రూ.2.75 లక్షల కోట్ల బడ్జెట్ ఏమాత్రం సరిపోయే పరిస్థితి లేదని తెలిపారు. దుబారాపై అధ్యయనం చేసి వాస్తవ బడ్జెట్ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. దళితబంధు స్థానం అంబేద్కర్ అభయహస్తం పథకం కింద దళితులకు రూ.12 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, కానీ బడ్జెట్ ఆ పథకానికి నిధులు కేటాయించలేదని తెలిపారు. పెరిగిన ఎస్‌సి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను 18 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చే లోపల రిజర్వేషన్ల పెంపునకు చర్యలు తీసుకోవాలని కోరారు.

### నల్గొండ సభలో హెూంగార్డు చనిపోతే ఆదుకోలేదు : మంత్రి కోమటిరెడ్డి

కడియం శ్రీహరి వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. నిరుద్యోగులను గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మోసగించినట్లు తామూ మోసగిస్తామనడం సరికాదని హితవు పలికారు. బిఆర్ఎస్ పార్టీది ప్రతిపక్షం కాదని, ఫ్రస్టేషన్ పక్షమని ఎద్దేవా చేశారు. నల్గొండలో బిఆర్ఎస్ సభ పెట్టినప్పుడు హెూంగార్డు చనిపోతే కెసిఆర్, కెటిఆర్ బాధిత కుటుంబాన్ని ఆదుకోలేదని మండిపడ్డారు. తెలంగాణ వచ్చాక మొదటి ముఖ్యమంత్రి దళితుడే అని కెసిఆర్ చెప్పారని గుర్తు చేశారు. దళితుడిని సిఎం చేయకపోతే తన తల తీసుకుంటానని కెసిఆర్ అన్నారని, అసలు ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. భట్టి విక్రమార్క ప్రతిపక్ష నేత అయితే కెసిఆర్ భరించలేకపోయారని పేర్కొన్నారు. తాము కొత్తగా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేదని, కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఉద్యోగాలకు సంబంధించి న్యాయ వివాదాలు పరిష్కరించి ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. కొత్తగా టిఎస్‌పిఎస్‌సి కమిషన్‌ను నియమించామని, కమిషన్‌ను ప్రక్షాళన చేసి అదనపు సిబ్బందిని ఇచ్చామని తెలిపారు. టిఎస్‌పిఎస్‌సికి ఇప్పటికే రూ.40 కోట్లు మంజూరు చేశామని, ఉద్యోగాల నోటిఫికేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. పదేళ్లుగా ఉద్యోగాల కోసం యువత ఎదురుచూశారని, యువత కలల సాకారం కోసం ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు.

# గత తొమ్మిదేళ్లలో రూ. 30 వేల కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు చేశాం

(మొదటి పేజీ తరువాయి)

మోహన్ యాదవ్ ప్రసంగిస్తూ కొమురవెల్లి (హాల్ట్) రైల్వే స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపనను తిలకించడం శుభపరిణామమని తెలిపారు. భారతీయ రైల్వేలు సామాన్య ప్రజలకు ఎంతో కీలకమని మరియు దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. భారతీయ రైల్వేలు దేశములోని దక్షిణం ఈశాన్య-తూర్పు %--% పశ్చిమ మొదలైన అన్ని ప్రాంతాలను, మధ్యప్రదేశ్ తో కలుపుతున్నాయని అన్నారు. రైల్వే మౌలిక సదుపాయాలు రైలు అనుసంధానంతో దేశమంతటా భారీ అభివృద్ధిని సాధిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. యాత్రికుల సౌకర్యార్థం కొమురవెల్లి స్టేషన్‌లో అన్ని అధునాతన వసతులు వేగవంతముగా నిర్మించబడతాయని ఆశిస్తున్నాను అని అన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ స్వాగతోపన్యాసంలో రాబోయే కొమురవెల్లి స్టేషన్ యాత్రికుల ప్రయాణీకులకు ప్రయోజనం చేకూరుస్తుందని, మొదటిసారిగా పుణ్యస్థలానికి ప్రజలకు నేరుగా రైలు అనుసంధానాన్ని అందిస్తుందని ఆయన అన్నారు. స్టేషన్ ఆలయం నుండి 3 కిలోమీటర్ల కంటే తక్కువ దూరంలో ఉండడమువలన రైలు వినియోగదారులకు సౌకర్యంగా ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థులు, చిన్న వ్యాపారులు, సాధారణ ప్రయాణికులు మరియు రోజువారీ కూలీలకు కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.**ప్రయోజనాలు ఇవీ:** కొమురవెల్లి ప్రాంత ప్రజలకు మొదటి సారిగా రైలు అనుసంధానం.మధ్య తెలంగాణ ప్రాంతంలోని తీర్థయాత్రికుల పర్యాటకానికి గొప్ప ఊతం. ప్రయాణీకులకు సురక్షితమైన, వేగవంతమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన రైలు ప్రయాణాన్ని అందిస్తుంది. ఈ ముఖ్యమైన ఆలయ పట్టణంలో క్రమంగా పెరుగుతున్న జనాభా రవాణా అవసరాలను తీరుస్తుంది. తెలంగాణ రాజధానికి నేరుగా రైలు అనుసంధానాన్ని కలుగజేస్తుంది. మనోహరాబాద్ - కొత్తపల్లి మధ్య నూతన రైల్వే లైన్ పూర్తిగా ప్రారంభమైన తరువాత వేములవాడ, భీమేశ్వరాలయం, కొండగట్టు, కోటిలింగేశ్వర స్వామి దేవాలయం వంటి ముఖ్యమైన యాత్రా స్థలాలను కలుపుతుంది. ఈ నూతన రైలు మార్గం పూర్తయిన తర్వాత హైదరాబాద్ నగరం నుండి కరీంనగర్ వైపు అతి తక్కువ దూరం గల మార్గంగా పనిచేస్తుంది తద్వారా సుదూర ప్రాంతాలకు సైతం రైళ్లను ప్రవేశపెట్టడానికి వీలు కల్పిస్తుంది.ఈ ప్రాంతంలోని ప్రజల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది.

# బిజెపి అవినీతికి అడ్డుకట్ట పడింది

**- ఎన్నికల బాండ్ల తీర్పుపై కాంగ్రెస్ స్పందన**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేస్తూ సుప్రీంకోర్టు గురువారం వెలువరించిన తీర్పును కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. నోట్ల కన్నా ఓట్ల బలం గొప్పదన్న సత్యం ఈ తీర్పు ద్వారా మరోసారి నిరూపితమైందని కాంగ్రెస్ పేర్కొంది. భవిష్యత్తులో ఇటువంటి మోసపూరిత ఆలోచనలకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పాల్పడదన్న ఆశాభావాన్ని కాంగ్రెస్ వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు మాటలను ఆలకించి ప్రజాస్వామ్యం, పారదర్శకత, ఎన్నికలలో సమన్యాయం పరిధవిల్లేలా చూడాలని బిజెఇకి హితవు చెప్పింది.ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు దీన్ని అపారదర్శక, అప్రజాస్వామికంగా పేర్కొన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ తన 2019 ఎన్నికల మేనిఫెస్టోలో ఈ మోసపూరిత పథకాన్ని రద్దు చేస్తామని వాగ్దానం చేసిందని ఆయన తెలిపారు. రాజ్యాంగ విరుద్ధమైన ఈ నల్లధనం మార్పిడి పథకాన్ని రద్దు చేస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును తాము స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. బిజెపి కోశాగారాన్ని నింపడానికి మోడీ ప్రభుత్వం, ప్రధాని కార్యాలయం(పిఎంఓ), ఆర్థిక మంత్రి కలసి ఆర్‌బిఐ, ఎన్నికల కమిషన్, పార్లమెంట్, ప్రతిపక్షం వంటి వ్యవస్థలను ఎలా ధ్వంసం చేశాయో తమకింకా గుర్తుందని ఖర్గే ఆరోపించారు.ఈ పథకం కింద కొన్న బాండ్లలో 95 శాతం బిజెపికే ముట్టినా ఆశ్చర్యపోనక్కర్లేదని ఆయన వ్యాఖ్యానించారు. కాగా..కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సుప్రీంకోర్టు తీర్పుపై స్పందిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ అవంటింఇచే అవినీతి కార్యకలాపాలకు మరో నిదర్శనం నేడు ప్రజల ముందున్నదని అన్నారు. ముడుపులు, కమీషన్లు తీసుకునేందుకు మరో మార్గంగా ఎన్నికల బాండ్లను బిజెపి ఉపయోగించుకుందని ఆయన ఆరోపించారు. నేటితో ఈ అవినీతికి కాలం చెల్లిందని ఆయన అన్నారు.



## 17న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు : తలసాని

**హైదరాబాద్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 17న బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డితో కలిసి తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఆలయాలు, మసీదులో, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు జరిగేలా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. వికలాంగులకు వీల్‌చైర్స్ పంపిణీ, ఆటో డ్రైవర్లకు ఇన్సురెన్స్ పత్రాల పంపిణీ, పేషెంట్స్ పండ్ల పంపిణీ తదితర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కేసీఆర్ రాజకీయ ప్రస్థానం, ఉద్యమ నేపథ్యంలో రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని సైతం ప్రదర్శించడం జరుగుతుందన్నారు. 70వ జన్మదినం సందర్భంగా 70 కిలోల భారీ కేక్‌ను కట్ చేయనున్నట్లు వివరించారు.



# ఘనంగా సేవలాల్ 285వ జయంతి వేడుకలు

**- భారీ ర్యాలీతో కదం తొక్కిన గోర్ బంజారాలు**

**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హనుమకొండ నగరంలో సంత్ సద్గురు సేవా లాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ యువ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి. కార్పొరేటర్లు, ఉద్యోగులు, వడ్డేపల్లి బంజార సంఘాలు పాల్గొన్నారు. గురువారము వేయి స్తంభాల గుడి వద్ద నుండి శోభాయాత్ర ర్యాలీ ని కార్పొరేటర్ మామిండ్ల రాజు తో కలసి కాంగ్రెస్ నాయకుడు విష్ణు వర్ధన్ రెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. బంజార చరిత్ర, సంస్కృతీ సాంప్రదాయాలు ఎంతో బాగుంటాయని, వారీ పాటలు, నృత్యాలు ఎంతో అలరించాయని ,కాంగ్రెస్ ప్రభుత్వంలో బంజారాలకు సముచిత స్థానం కల్పించారని సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ఇప్పటివరకు ఏ ప్రభుత్వము సెలవు ఇవ్వలేదని, మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగస్తులకు సెలవు మంజూరు చేసి జయంతి వేడుకలో చేసుకోండి అని చెప్పడం అద్భుతమైనటువంటి విషయమని ఆయన పేర్కొన్నారు .ఈ సందర్భంగా గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్



అనంతపురం జిల్లా గుత్తిలో జన్మించి చిన్నతనం నుండే తన భక్తిని చాటుకుంటూ తన మహిమ మహిమలతో అద్భుతాలు సృష్టించారు . బంజారాలను ఐక్యతగా ఉంచే పనిలో నిమగ్నమై అందరిని ఏకధాటిగా నిలబెట్టిన చరిత్ర సేవాలాల్ మహారాజ్ దన్నారు .గ్రేటర్ వరంగల్లో బంజారా లకు సేవలాల్ భవన్ ను సాధించుకొని సిటీలో ఒక లక్షకు పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నారని , తమకు ఒక ఫంక్షన్ హాల్ నిర్మాణంతోపాటు దేశవ్యాప్తంగా సెలవు మంజూరు చేయాలని అన్నారు. సిఐ కాశీరం మాట్లాడుతూ.. సేవలాల్ మహారాజు జయంతిని గోర్ బంజార సంఘం వారు చాలా అద్భుతంగా చేయడం అభినందనీయమని, రానున్న రోజుల్లో బంజరాలకు ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్పొరేటర్లు మామిళ్ళ రాజు ,దివ్య రాణి నాయక్ సంఘము ప్రధాన కార్యదర్శి రవీందర్, కోశాధికారి గుగులోతు తిరుపతి, ఉపాధ్యక్షులు బాలు నాయక్, సహయ కార దర్శి గుగులోతు వినేష్, అధ్యక్షులు సుందర్ నాయక్ వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ నెంబర్ భూక్యా ఉషన్, కేయూ శాఖ నేత భాస్కర్ ,బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోతు నాను నాయక్, గోర్ సేన హా నుమకొండ జిల్లా అధ్యక్షులు తేజవత్ ఫణికుమార్, ఎంపిటిసి మహేశ్, బి ఆర్ ఎస్ మండల అద్యక్షులు నరసింహ నాయక్, జెడ్పీటీసి సింగి లాల్,ఎల్ ఎచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వెంకట్, వివిధ ఉద్యోగ సంఘాలు ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# మినీ మేడారం అగ్రంపాడు సమ్మక్క - సారలమ్మ జాతరలో భక్తులు ముందస్తు మొక్కులు

**- జాతరలో భక్తుల సందడి**

**ఆత్మకూర్, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతరలో గురువారం భక్తులు ముందస్తుగానే మొక్కులు చెల్లించుకుంటున్నారు.సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద భక్తులు పసుపు, కుంకుమ,చీరే సారే నిలువెత్తు బెల్లాన్ని ఒడిబియ్యాన్ని సమర్పిస్తున్నారు. కొబ్బరికాయలు కొట్టి అమ్మవార్లకు మొక్కుకుంటున్నారు. శివసత్తుల పూనకలతో పులకరించారు. హుండీలలో భక్తులు కానుక సమర్పిస్తున్నారు. అనంతరము అమ్మవార్లకు మేకలను,గొర్రెలను బలిస్తున్నారు భక్తులు తలనీలాలు సమర్పిస్తున్నారు. భక్తులు జాతర పరిసర ప్రాంతాల్లో వంటలు చేసుకుని చెట్ల కింద విడిది చేస్తున్నారు.

**జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు**



జాతరలో గత పది రోజులుగా జరుగుతున్న పనులను తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సిఐ సంతోష్ ఎండోమెంట్ అధికారులు వివిధ శాఖల అధికారులతో కలిసి గురువారం పర్యవేక్షించారు.జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ముందస్తుగానే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో డిఈ లింగారెడ్డి పి ఆర్ ఏ లత ఎండోమెంట్ అధికారి శేషగిరి జూనియర్ అసిస్టెంట్ గోపు శ్రీనివాస్, పూజారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**అమ్మవార్లను దర్శించుకున్న న్యూ రైతు రాజా ఆగ్రో ఎండి వాసం రాజు**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెండవ జాతరగా పేరుగాంచిన ఆగ్రంపాడు సమ్మక్క సారలమ్మ వనదేవతలను గురువారం న్యూ రైతు రాజా ఆగ్రో ఎండి వాసం రాజు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వాసం రాజు మాట్లాడుతూ అమ్మవారు దర్శించుకోవడం నాకెంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. భవిష్యత్తులో వనదేవతలకు తన వంతు సహాయ సహకారము తప్పకుండా ఉంటుందని హామీ ఇచ్చారు. అమ్మవార్లకు వచ్చే రెండేళ్లకు తన మొక్కును చెల్లిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ రైతు రాజా ఆగ్రో సభ్యులు బైర శంకర్, కెత్తే పూర్ణచందర్, ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ గోపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వైద్య రంగంలోని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**వరంగల్, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** సామాజిక కార్మిక న్యాయ వేదిక వరంగల్ ఉమ్మడి జిల్లా హన్మ కొండలోని సామాజిక న్యాయ వేదిక జిల్లా కార్యాలయంలో వరంగల్ ఎంజీఎం, సికేఎం, కాళోజీ, ఐ హాస్పిటల్లో పని చేస్తున్న కార్మికుల సమావేశానికి కార్మిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు గొర్రె నాగ రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేశ బోయిన సాంబయ్య యాదవ్, కార్మిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు సాధం సునీల్ యాదవ్, న్యాయ వేదిక వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్ లు హాజరై మాట్లాడుతు వైద్య రంగములో 20 సంవత్సరాలు గా కార్మికులు చాలి చాలని జీతాలతో పని చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ జీతాలతో కనీసం కుటుంబ పోషణ జరుగక తమ పిల్లలకు ఫీజులు కట్టలేక




చదివించుకొలేని.పోషించు కొలేని దుస్థితిలో దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారనీ వారు అన్నారు. కొన్ని సమయాలలో వారిని నియమించిన సంస్థలు తొలగిస్తూ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం గుడ్డిగా ప్రవర్తిస్తుంది కార్మికులు గా చేరిన ప్రతి కార్మికునికి ఉద్యోగ భద్రత కల్పించాలనీ వారిని నియమించిన సంస్థలు సరియైన వేతనాలు ఇవ్వకుండా ఎట్టి చాకిరీ చేయించడాన్ని తప్పు పట్టారు ప్రభుత్వం నుండి వచ్చే వేతనాలను నేరు గా కార్మికులకు అందేవిధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి కార్మికులను రక్షించాలని ప్రభుత్వాన్ని సామాజిక న్యాయ వేదిక డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇ. అనిల్, గిరిబాబు, ప్రభాకర్ సాగర్, పృథ్వీ, నాగిరెడ్డి, కే.ఇందిరా, జె.స్వరూప, లక్ష్మణ్, జిఏ చారీ లలిత, జంపయ్య, జయ షీలా, జే.కుమార్, కమల తదితర నాయకులు పాల్గొన్నారు.

# హనుమకొండ చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయంలో ఈనెల 17న ఘనంగా.. 12వ స్నాతకోత్సవం వేడుకలు




**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం పూర్వపు చైతన్య డిగ్రీ, పిజీ కళాశాల స్వయం ప్రతిపత్తి కిషన్ పురలో 12వ స్నాతకోత్సవం ఈనెల 17న ఉదయం 11 గంటలకు నిర్వహించుచున్నామని చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం చైర్మన్ పురుషోత్తం రెడ్డి అన్నారు. ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఎస్ చంద్రశేఖర్ మాజీ సెక్రెటరీ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ, భారత ప్రభుత్వం అతిథులుగా మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా తో చైర్మన్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటివరకు మా విశ్వవిద్యాలయంలో 80 మంది అధ్యాపకులు, 9 కో సూపర్వైజర్స్ పర్యవేక్షణలో 54 పరిశోధకులు పిహెచ్డి పరిశోధనలు కొనసాగిస్తున్నారు. 45 మంది పరిశోధకులు పిహెచ్డి పరిశోధనల సిద్ధాంత గ్రంథాలను సమర్పించగా 12 మంది పరిశోధకులు పిహెచ్డి పట్టాలను పొందినారు. అంతేకాకుండా మాధ్యపాకులు వివిధ విశ్వవిద్యాలయాల పిహెచ్డి సిద్ధాంత గ్రంథాల న్యాయ నిర్ణీతగా వెళ్తున్నారని తెలుపుటకు సంతోషిస్తున్నాము. మా విశ్వవిద్యాలయ మేనేజ్మెంట్ వారు ప్రతిభగల పరిశోధనలు చేసిన అధ్యాపకులకు చైతన్యం పేరిట బంగారు పతకాలను కూడా అందజేస్తున్నాం, చైతన్య యూత్ ద్వారా విద్యార్థి యొక్క ఆదర్శ శాతం పిస్ వివరాలు సెమిస్టర్ పరీక్ష ఫలితాలు నోటిఫికేషన్ డిజిటల్ గ్రంథాలయాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వీక్షించవచ్చు ఇది మా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థుల యొక్క జనరల్ నాలెడ్జ్ ను గుర్తించుటకు పెంపొందించుటకు చైతన్య టాలెంట్ క్వెస్టను నిర్వహించు, ఈ కార్యక్రమాన్ని వి6 లో ప్రసారం చేసాము ఇప్పటివరకు 10 ఎపిసోడ్లను పూర్తి చేసాము, ప్రతి ఎపిసోడ్లో గెలిచిన వారికి పదివేల బహుమతిగా ఇవ్వడం జరిగింది తుది విజేతలకు ఒక లక్ష రూపాయలు ఇచ్చినాము. ఈ విద్యా సంవత్సరంలో నర్సింగ్ కోర్సును ప్రవేశపెట్టిన కరెంటు ఇంగ్లీష్ రివ్యూ జర్నల్ ఆప్ జర్నల్ ఆఫ్ ఫార్మసీ అండ్ డ్రగ్స్ జర్నల్ ఆఫ్ ఇన్వెంటీస్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అండ్ 5 ఫ్యాకల్టీ రీసెర్చ్ పత్రికలను ప్రచురిస్తున్నాము ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చక్రవర్తి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ పాల్గొననున్నారని అన్నారు. అధ్యాపకులు, పిఆర్ఓతదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలి



**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** గిరిజనుల ఆరాధ్య దైవమైన మేడారం జాతరను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. గురువారం మేడారం మహా జాతర నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ లోని పలు ప్రాంతాలను వివిధ శాఖల అధికారులతో కలిసి హనుమకొండ జిల్లా కలెక్టర్, వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం పరిశీలించారు. పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ తోపాటు అలంకార్ జంక్షన్, ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మ గడ్డ, ఆరేపల్లి, వరంగల్ బస్టాండ్ ప్రాంతాలను అధికారులతో కలిసి కలెక్టర్, పోలీస్ కమిషనర్ పరిశీలించారు. మేడారం మహా జాతరకు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరెపల్లి శివారులో మేడారం వెళ్లే భక్తులకు హెూల్డింగ్ పాయింట్లను పరిశీలించారు. వరంగల్ బస్టాండ్ నుంచి, కాజీపేట రైల్వే స్టేషన్ నుండి మేడారం వెళ్లి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడంపై పరిశీలించారు. అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జి, సెంట్రల్ జోన్ డిసిపి ఎం.ఎ. భారీ, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత, ఏసీపీలు భోజరాజు, దేవేందర్ రెడ్డి, కిరణ్ కుమార్, బోనాల కిషన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్, సీతారెడ్డి,సుజాత, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## చర్చిని కూల్చి, క్రైస్తవుల పైన దాడి చేసిన మతోన్మాదులను అరెస్టు చేయాలి

**- తెలంగాణ పాస్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అబ్రహం**



**హనుమకొండ, ఫిబ్రవరి15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** చర్చిని కూల్చి, క్రైస్తవులపైన దాడి చేసిన మతోన్మాదులను అరెస్టు చేయాలనీ తెలంగాణ పాస్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అబ్రహం ప్రభుత్వాన్ని కోరారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం జన్వాడ గ్రామంలో పెద్ద సంఖ్యలో ఆర్ఎస్ఎస్ గూండాలు గ్రామంలో ఉన్నటువంటి మెథడిస్టు చర్చ్ పై దాడి చేసి చర్చిని ధ్వంసం చేస్తూ అక్కడున్నటువంటి క్రైస్తవులపైన కర్రలతో ఇనుప రాడ్లతో దాడి చేసిన మతోన్మాదులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుచున్న దాదులను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ, వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఉన్న క్రైస్తవులకు, చర్చ్ లకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలనీ ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి చర్చ్కి భద్రత కల్పించాలని ఆయన కోరారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో ముందస్తూ చర్యలు తీసుకోవాలని కోరారు.

## కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిసిన ఎంపీడీవోలు



**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను పలువురు ఎంపీడీవోలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బుధవారం ఆయా మండలాలకు ఎంపీడీవోలుగా బాధ్యతలు స్వీకరించగా, గురువారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, హసన్ పర్తి ఎంపీడీవో ఐ. ప్రవీణ్, ఐనవోలు ఎంపీడీవో పి. వెంకటేశ్వర్లు, ధర్మసాగర్ ఎంపీడీవో కె. అనిల్ కుమార్, ఎల్కతుర్తి ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్, శాయంపేట ఎంపీడీవో ఎ. ఫణి చంద్ర, నడికుడ ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస్, దామెర ఎంపీడీవో జి. కల్పన ఉన్నారు.

## మేడారం జాతరకు పకడ్బందీగా అన్ని విధాల ఏర్పాట్లు పూర్తి చేశాం

**- మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీతో కలిసి సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క**



**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ములుగు జిల్లా మేడారంలో నూతనంగా ఏర్పాటైన మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) పాల్గొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మేడారం జాతర కు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని, గత నెలరోజులుగా భక్తులు లక్షలాదిగా తల్లులను దర్శించుకోవడానికి వస్తున్నారని, జాతర సమీపిస్తున్న నేపథ్యంలో మా అధికారులు అన్ని విధాలుగా సిద్దంగా ఉన్నారని, నూతన కమిటీ చైర్మన్, డైరెక్టర్లు అందరినీ సమన్వయము చేసుకొని జాతర విజయవంతం చేయాలి అని, చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఆర్రెం లచ్చు పటేల్ తో పాటు డైరెక్టర్లకు మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావు తో పాటు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొగుళ్ళపల్లి ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన జయశ్రీ



**మొగుళ్ళపల్లి, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మొగుళ్లపల్లి ఎంపీడీవోగా జయశ్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో కృష్ణవేణి వరంగల్ జిల్లా గీసుకొండ మండలానికి బదిలీపై వెళ్లారు. జయశ్రీ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై మొగుళ్లపల్లి కి వచ్చారు.

### కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఆహ్వానించిన గౌడ సంఘం నాయకులు



**నడికూడ, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల నియోజకవర్గం నడికుడ మండలం వరికోల్ గ్రామంలో ఈ నెల 16వ తేదీ నుండి 21 వరకు నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి వనం ఎల్లమ్మ జమదగ్ని మహాముని కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని హనుమకొండ లోని వారి నివాసంలో ఆ గ్రామ దేవ గౌడ సంఘం నాయకులు కలిసి ఆహ్వానించారు.

### హోమియోకేర్ సెంటర్‌ను ప్రారంభించిన డాక్టర్ పగడాల దేవి వరప్రసాద్



**ఖమ్మం, ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో పగడాల హోమియో కేర్ సెంటర్ నూతనముగా డాక్టర్ పగడాల దేవి వరప్రసాద్ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎం వి ఎల్ నరసింహ, స్థానిక కార్పొరేటర్ దొడ్డ నగేష్, ఆర్ జె సి కృష్ణ, పగడాల మోహన్ రావు, కొండయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖమ్మంలో హోమియో కేర్ సెంటర్ ల ద్వారా సుదీర్ఘంగా దీర్ఘకాలికంగా తగ్గని ఎన్నో వ్యాధులకు అన్ని రకాల సరిపడు వైద్యాలు హోమియోకేర్ ద్వారా ఆపరేషన్ అవసరం లేకుండానే ఉన్నాయని అన్నారు. త్వరలో ఖమ్మంలోనే కాకుండా అన్ని చోట్ల బ్రాంచీలు ఓపెన్ చేస్తామని తెలిపారు.

## కార్మిక, కర్షక దేశవ్యాప్త బందును విజయవంతం చేయండి

**- పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలనీ కోరుతున్న రైతన్న - అఖిలపక్ష కార్మిక సంఘాలు, రైతు సంఘాల పిలుపు**




**ఇల్లందు, ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** రేపు రైతన్నలకు మద్దతుగా జరగబోయే భారత్ బంద్ పిలుపుకు ఈ రోజు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు లో రైతుల పక్షాన మద్దతుగా నిలబడుతూ అఖిల పక్షం లోని వివిధ ప్రజాసంఘాలు నిరసన వ్యక్తం చేసే తరుణం లో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించి అఖిల పక్షం చేపట్టే నిరసనలో బాగామయ్యారు.వివిధ పార్టీ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన నాయకులు ఇల్లందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి,ఈసం నరసింహా రావు,సోను భాయ్, జాన్సన్, కమలాకర్, సలీం, శ్యామ్‌లు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యాక్రమానికి హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్



**కురవి, ఫిబ్రవరి15(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది మేక సునీల్ రెడ్డి తండ్రి మేక సంజీవ రెడ్డి ఇటీవల స్వర్గస్తులవగా గురువారం రోజున అయ్యగారిపల్లిలో దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరైనా టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, మహబూబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చిదిరాల శరత్, ఎడ్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

# కల్వర్టు పనులలో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు

**- ఈ కల్వర్టు ఉంటుందా...?**



**బయ్యారం,ఫిబ్రవరి15(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ మండలంలో ఇక్కడ ప్రభుత్వ నిధులతో పనులు చేసే సదరు కాంట్రాక్టర్లు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేస్తున్నట్లు వాటిని పర్యవేక్షించే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో శోక్లాతండ, వెంకట్రాం పురం గ్రామస్తులు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వివరాలలోనికి వెలితే మండలంలో వెంకట్రాంపురం – శోక్లాతండ ఆర్ అండ్ బి రోడ్డు మార్గ మధ్యలో దొమ్మరి దాని చెరువు అలుగు నీరు ప్రవహించే వాగు పై పాత కల్వర్టు ఉండేది,అది శిథిలావస్థకు చేరి వాహనాలకు ఇబ్బందులు ఏర్పడటంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో సుమారుగా 2021- 22 సంవత్సరంలో ఆ కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరి అయినట్లు సమాచారం . సదరు కాంట్రాక్టరు పనులు పూర్తి చేసి, సంవత్సరం కాలం గడవక ముందే కల్వర్టుకు ఉపయోగించిన స్టీలు పైకి తేలి కనపడుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. దీనిపై అటుగా వెళ్లే వాహన దారులు రాజుల సొమ్ము రాళ్ల పాలు అయ్యాయని ఆరోపనలు చేయడం గమనర్హం.దీనిపై ఆర్ అండ్ బి ఏఇ అనిల్ వివరణ కోసం ప్రయత్నించగా వారు స్పదించడం లేదు.

## నేటి దేశవ్యాప్త రవాణా బంద్‌ను జయప్రదం చేయండి




**హనుమకొండ జిల్లా స్టాపర్, ఫిబ్రవరి15(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా తెలంగాణ ప్రైవేట్ స్కూల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ డ్రైవర్స్, క్లీనర్స్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కాజీపేట మండలంలోని మడికొండ ఆర్ ఎన్ ఆర్ గార్డెన్స్ లో సమావేశం నిర్వహించడమైనది, ఈ సమావేశంలో కాజీపేట ప్రధాన కార్యదర్శి ఇంద కరుణాకర్ మరియు టేకుల తిరుమల్ మాట్లాడుతూ ఆలిండియా మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్క్ ఫెడరేషన్ మరియు ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ నాయకులతో కలిసి ఈనెల 16న దేశవ్యాప్త రవాణా బందును చేపట్టడం జరుగుతుంది. ఈ బందుకు ముఖ్య కారణం హిట్ అండ్ రన్ బి ఎన్ ఎస్ 106 (1)(2) సెక్షన్ల ప్రకారం కేంద్రం ఇటీవల నిర్ణయించిన యాక్సిడెంట్ అయితే డ్రైవర్లకు 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 7 లక్షల రూపాయలు జరిమానా విధిస్తామని చట్టం చేస్తున్నారు. కేంద్రం ఈ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, దీనికి గాను నిరసనగా ఫిబ్రవరి 16వ తేదీన బందును చేపడుతున్నామని. ఈ బంద్ కు మద్దతుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బస్సుల బందుకు పిలుపునిస్తున్నామని అన్నారు. అదేవిధంగా హిట్ అండ్ రన్ బి.ఎన్.ఎస్ 106 (1)(2) సెక్షన్లను వెంటనే రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా కార్మికులకు కనీస వేతనం క్రింద 26 వేల రూపాయలు మరియు పదివేల రూపాయలు పెన్షన్ అందించాలని, మరియు 2019 మోటార్ వాహనాల చట్టంను రాష్ట్రంలో అమలు చేయవద్దని, సవరణలను ఉపసంహరించుకునే విధంగా కేంద్రం ప్రభుత్వం పై రాష్ట్రం ప్రభుత్వం ఒత్తిడి చేయాలని, రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని. ఈ సమావేశంలో అధ్యక్షుడు గడ్డం శీను, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి విజయకుమార్, కాజీపేట ప్రధాన కార్యదర్శి ఇంద కర్ణాకర్, టేకుచెట్ల తిరుమల్, ఉపాధ్యక్షులు దుగ్గింపుడి మర్రెడ్డి, అప్పాని శ్రావణ్ కుమార్, కోశాధికారి భోగి రాజేష్, మాదాసు కుమార్, సహాయ కమిటీ సభ్యులు తోట నాగరాజు, కర్రే అనిల్ కుమార్, పి నాగరాజు, ప్రచార కమిటీ సభ్యులు డేల్లీ శివకుమార్, చిర్ర సురేష్ కుమార్, కాసగాని రవి, గడ్డి సురేష్ కుమార్, సంయుక్త కమిటీ సభ్యులు షేక్ సాజిద్, దద్దు లక్ష్మణ్, కమిటీ సభ్యులు గాలి రమేష్, ఎండి ముషీర్, కొలిపాక రమేష్, ఆవుల వెంకటేష్, తీరాల రఘు, కొండేటి శ్రావణ్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

**- టిడిపి ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ**

**ఇల్లందు, 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇల్లందు పట్టణంలో ట్రాఫిక్ సమయ్య లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ గురువారం ప్రకటనలో కోరారు. ప్రధానంగా పట్టణంలో దాదాపుగా 90 శాతం వ్యాపారం ఆమ్ బజార్ ఏరియాలో జరుగుతున్నదని అన్నారు. పట్టణ వాసులే కాకుండా చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల నుంచి ప్రతిరోజు వేలాదిమంది ప్రజలు ఆమ్ బజార్ ఏరియాలో తమ వ్యక్తిగత పనుల కోసం వస్తూ ఉంటారని అన్నారు. ప్రధానంగా అంబజార్ ఏరియాలో హోటల్స్, వస్త్ర దుకాణాదారులు, రైతు పనిముట్ల వ్యాపారస్తులు, బంగారం వ్యాపారస్తులు, హాస్పిటల్స్, కిరాణా షాపులు, సిమెంట్ పెయింటింగ్ మొదలైన వ్యాపారస్తులు దాదాపుగా ఆమ్ బజార్ ఏరియా లోనే వ్యాపారం చేస్తుండగా ఆటో నుంచి మొదలు లారీలతోటి వారికి సంబంధించిన ఎగుమతి దిగుమతి చేస్తున్నారన్నారని అన్నారు. వ్యాపారం చేసే వ్యక్తులు, కొనుగోలుదారులు వారికి సంబంధించిన టు వీలర్, కార్లను సైతం దుకాణాల ముందు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయడం వలన ట్రాఫిక్ అంతరాయంతో ఆటో డ్రైవర్లు పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పట్టణ ప్రజలకు వ్యాపారస్తులకు ఇబ్బంది కలగకుండా సంబంధిత అధికారులు ఆలోచన చేసి వాహనాల పార్కింగ్ కు ప్రత్యామ్నాయం చూపించాలని కోరారు.




## క్రిస్టియన్ మైనార్టీలపై ఆర్ఎస్ఎస్ దాడి అమానుషం

**- బిఎస్పి జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు**



**ఖమ్మం, ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** క్రిస్టియన్ మైనార్టీలపై ఆర్ఎస్ఎస్ దాడి అమానుషమని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు అన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం, జన్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేసుకుంటున్న క్రిస్టియన్ మైనారిటీలపై దాడికి వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ... జన్వాడలో బిజెపి, ఆర్ఎస్ఎస్ గుండాలు, మనువాద ఆధిపత్యకుల పార్టీలకు సంబంధించిన నాయకులు మూకుమ్మడిగా, అమానుషంగా మెథడిస్ట్ చర్చిలోకి చొరబడి విచక్షణా రహితంగా ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేసి 50 మందికి పైగా గాయపరచడం అత్యంత దుర్మార్గ చర్య అన్నారు. నిత్యం దేశభక్తి గురించి మాట్లాడే బిజెపి.. పైన పటారం లోన లోటారం అన్నట్టుగా దానిమాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ గుండాలతో కలసి ఈ దుశ్చర్యకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. ఆర్ఎస్ఎస్ తో పాటు ఆధిపత్య పార్టీలకు సంబంధించిన నాయకులు అహంకారంతో దళిత క్రైస్తవులను కొట్టి గాయపరచడమే కాకుండా హతమార్చాలని ప్రయత్నించారని దుయ్యబట్టారు. ఈ దాడిలో 50 మందికి పైగా గాయపడగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. రాష్ట్ర రాజధానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలోనే ఈ దుశ్చర్య జరిగిందంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. దాడిలో గాయపడిన వారిని పరామర్శించడానికి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, బహుజనుల శ్రేయోభిలాషి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలోనే అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. ఘటన జరిగి మూడు రోజులు కావస్తున్న బిఎస్పి మినహా, ఇప్పటివరకు ఒక్క రాజకీయ పార్టీ కూడా ఈ దాడి గురించి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం, క్రైస్తవ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నటువంటి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలి అన్నారు. దాడిలో పాల్గొన్న దుండగులందరినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ బాధితులకు అండగా ముస్లిం, క్రైస్తవ మైనారిటీలను కాపాడుకోవడానికి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపట్టడానికైనా వెనకాడదని అన్నారు. జిల్లా ఇన్చార్జీలు ఎం పుల్లయ్య, నారపోగు ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శులు అయితగాని శ్రీనివాస్, బి ఉపేందర్, పల్లెపోగు విజయ్, బచ్చలకూరి బాలరాజు, నాయకులు దారెల్లి రమేష్, షేక్అఫ్జల్, వంశీ, శ్రీనివాస్, నెమలి శ్రీకాంత్, రాజీవ్, బొడ్డు బాబురావు, కిషోర్ పాల్గొన్నారు.

## రేణుక చౌదరికి అభినందనలు తెలిపిన గార్ల, బయ్యారం మండలాల కాంగ్రెస్ నాయకులు





**గార్ల, బయ్యారం ఫిబ్రవరి15(పిసిడబ్ల్యూ న్యూస్):**మాజీ కేంద్ర మంత్రి తెలంగాణ రాష్టం నుండి రాజ్యసభ సభ్యురాలుగా ఎన్నిక చేసిన సందర్భంగా గార్ల,బయ్యారం మండలాల అద్యక్షులు కంబాల ముసలయ్య, రావూరి వెంకటరామయ్య ఆద్వర్యంలో జూబ్లీ హిల్స్ లోని రేణుక చౌదరి స్వగృహంలో గురువారం నేతలు వారికి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. అదే విదంగా ఏఐసీసీ పెద్దలు సోనియా గాంధీ,మల్లికార్జున్ ఖర్గే,ప్రియాంక గాంధీ, కేసి. వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో గార్ల,బయ్యారం మండలా ల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రేలా ఆగిరెడ్డి, వడ్లమూడి సురేష్, బయ్యారం మాజీ ఎంపిపి గుగులోత్ కిషన్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,ఓబీసీ మండల అధ్యక్షులు రావుల విష్ణు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌరీశెట్టి వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాట యోధుడు ధర్మభిక్షం

**- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం**

**- ధర్మభిక్షం 102వ జయంతి సందర్బంగా ఘన నివాళి**




**ఖమ్మం, ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తుది శ్వాస వరకు పీడిత, తాడిత ప్రజల పక్షాన పోరాడిన అలుపెరుగని పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్న ధర్మభిక్షం సిపిఐ నాయకునిగా, ఎంఎల్ఏ గా, ఎంపిగా విశేష సేవలను అందించారని కొనియాడారు. ధర్మభిక్షం 102వ జయంతి సందర్భంగా గురువారం బైపాస్ రోడ్డులోని గిరిప్రసాద్ భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ విద్యార్థిగా ఉన్నప్పుడే విద్యార్థుల్లో సామాజిక చైతన్యం కోసం కృషి చేశారని ప్రత్యేక హాస్టళ్లు ఏర్పాటు చేసి విద్యను ప్రోత్సహించారన్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో అగ్రభాగాన నిలిచిన ధర్మభిక్షం ప్రజలను సాయుధ పోరాటానికి కార్యోన్ముఖులను చేశారన్నారు. రహస్య జీవితం గడుపుతూ సాయుధుడై పోరాడుతూ వందలాది గ్రామాల విముక్తికి కృషి చేశాడని హేమంతరావు తెలిపారు. జైల్లో సైతం హక్కుట కోసం పోరాడిన ధర్మభిక్షం అనంతరం సూర్యాపేట నుండి ఎంఎల్ఏగా, నల్గొండ నుంచి ఎంపిగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. గీత పనివారల సంఘాన్ని ఏర్పాటు చేసి గీత కార్మికులకు అనేక హక్కులు సాధించిపెట్టిన ధర్మభిక్షం తెలంగాణ గర్వించదగ్గ యోధుడని హేమంతరావు తెలిపారు. తెలంగాణ చరిత్ర ఉన్నంత కాలం ధర్మభిక్షం పేరు సజీవంగానే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, టి. రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, నాయకులు గాదె లక్ష్మి నారాయణ, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఇటీకాల రామకృష్ణ పాల్గొన్నారు.

# వైభవంగా అభినవ్ భాస్కర్ జన్మదిన వేడుకలు

**-మోడీనే ఫ్యూచర్ మోడీతోనే మన ఫ్యూచర్ అంటూ అభినవ్ కీలక వ్యాఖ్యలు**

**- బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు**



**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ లో 60 డివిజన్ కార్పొరేటర్, బిజెపి యువ నాయకులు జన్మదిన వేడుకలు హంటర్ రోడ్ లోని కోడం గార్డెన్ లో యువత, అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇటీవల బిజెపిలో చేరిన యువ నాయకుడు 60వ డివిజన్ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ ఇటీవల బీజేపీలో చేరిన స్వర్గీయ మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమ స్పూర్తి ప్రదాత దాస్యం ప్రణయ్ భాస్కర్ గారి తనయుడు యువనేత కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ జన్మదినం సందర్భంగా తన అభిమానులు, బిజెపి యువత తొలిసారి ఓరుగల్లు నగరంలో బైక్ ర్యాలీనీ ఘనంగా నిర్వహించారు.. ఈ ర్యాలీలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు బిజెపి ప్రముఖులైన ధర్మపురి అర్వింద్ మరియు బిజెపి జిల్లా, రాష్ట్ర ప్రముఖులు, కార్పొరేటర్లు, యువత, అభినవ్ యువ అభిమానులు 500 ద్విచక్ర వాహనాలు, 100 కార్లతో మడికొండలోని ఈనాడు కార్యాలయం నుండి కాజీపేట, అదాలత్, హనుమకొండ చౌరస్తా, ములుగురోడ్డు, మున్సిపాలిటీ, హంటర్ రోడ్డు మీదుగా కోడం ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీని నిర్వహించి ఫంక్షన్ హాల్లో ఘనంగా అభినవ్ భాస్కర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎంపీ ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ యువ కెరటం అభినవ్ భాస్కర్ కు అఖండ కాషాయ దళం పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ట్రైసిటీస్ కాజీపేట– హనుమకొండ– వరంగల్ నగరాలతో తెలంగాణలో రెండో అతిపెద్ద నగరం మన ఓరుగల్లు కానీ అభివృద్ధిలో మాత్రం ఇదోక వెనుకబడిన ప్రాంతం తెలంగాణ వచ్చినంక కెసిఆర్ కుటుంబమే అన్ని రంగాల్లో వృద్ధి చెందిందింది కానీ మన నగరాలు అభివృద్ధిలో అక్కడే ఆగిపోయినయ్.. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిండు కానీ మేడిగడ్డ పర్రెలు వాసింది. ఆ పర్రెలను కాంగ్రెసోళ్లు ఎట్లా పెద్దగా చేద్దామా అని చూస్తుండ్రు.. అని ఎద్దేవా చేశారు.10 ఏండ్లు పాలించిన కెసిఆర్ కు, కొత్తగా ఆరు అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెసుకు కూడా తెలంగాణ అభివృద్ధి పట్టదని విమర్శించారు.తెలంగాణ వస్తే మన వరంగల్లుకు ఎయిర్పోర్ట్ రావాలే కానీ, ఆంద్రాలో కొత్తగా 07 ఎయిర్పోర్టులు వచ్చినాయి. అభినవ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ మొన్ననే మోడీ నాయకత్వంలో పనిచేసేందుకు ముందుకు వచ్చి బిజెపిలో చేరిన విద్యావేత్త, నవనాయకుడు తన తండ్రికి తగ్గ తనయుడు అభినవ్ భాస్కర్ ను దీవించాలని బిజెపి నుండి చాలా మంది సీనియర్లు వచ్చిండ్రు, మెరికల్లాంటి యువసైన్యం నీ వెంట ఉంది. ఆ యువశక్తితో పార్టీని ఈ చారిత్రాత్మక నగరంలో మరింత బలోపేతం చేసి ఎవరికి అందనంత స్థాయికి బీజేపీ పెంచే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు. సేవాలాల్ మహారాజ్ జన్మదినాన్నే మీరు జన్మించారు కనుక ఆయనలాగా అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జై భారత్ నినాదంతో అర్వింద్ ముగించారు.అనంతరం అభినవ్ భాస్కర్ మాట్లాడుతూపార్లమెంట్ సమావేశాల్లో చాలా బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ చాలా దూరం నుండి నన్ను ఆశీర్వదించేందుకు అర్వింద్ అన్న రావడం చాలా ఆనందమని ఆయన అన్నారు. బిజెపి దళంలో చేరిన నన్ను తమ బిడ్డలా భావించి ఆశీర్వదించేందుకు విచ్చేసిన సీనియర్ నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇవాళ ఇక్కడ ఉన్నది ఒక 1000 మంది మాత్రమే కాదు. 1000 కుటుంబాలులక్ష మందిని ప్రభావితం చేసే కాషాయ సైనికులు నా వెన్నంటి ఉన్నారు.. వారు బిజెపి బలోపేతం కోసం కష్టపడుతారు. మొన్న జరిగిన ఢిల్లీ ప్రెస్ మీట్ లో ఒక మహానాయకుడు ప్రణయన్న బిడ్డగా నన్ను అర్వింద్ అన్న లోకానికి పరిచయం చేస్తే మా బాబాయి తనకు ఎక్కడ ఇబ్బందిగా మారుతాననే అభద్రత భావంతో ఉన్నాడని, ఇవాళ బిజెపి పక్షాన యువత ఎందుకు నిలుస్తుందో ఉదాహరణలతో చెప్తూ మొన్న ఢిల్లీలో పార్టీలో చేరేందుకు వెళ్తే ప్రముఖులు బి.ఎల్ సంతోష్ 15 నిమిషాల సమయం కేటాయించి బీజేపీలో యువతకు ఉండే ప్రాముఖ్యతను అర్థం అయ్యేట్లు చేశారు. అంతే కాకుండా తరుణ్ చుగ్ తనను కలిసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ఆచారానికి అద్దంపట్టే చాలువాను తనకు కప్పేందుకు వస్తే ఆయన ఆ క్షణం ఆ శాలువను నాకు కప్పి ఓరుగల్లు నుండి ఒక యువ కార్పోరేటర్ మన పార్టీలో చేరుందుకు వచ్చిండు స్వాగతం అంటూ నాకు ఆ శాలువాను కప్పి సన్మానించి పార్టీలో యువత ప్రాధాన్యతను చెప్పకనే చెప్పిండు కాబట్టి ఈ వేదికపై నుండి పోయిన సంవత్సరం ఒక నినాదం ఇచ్చాను.. అదేంటంటే మనమే ఫ్యూచర్ మనదే ఫ్యూచర్ అని కానీ ఈ సారి దాన్ని సరి చేస్తూ మోడీ హే ఫ్యూచర్ మోడీ నే ఫ్యూచర్ మోడీతోనే మన ఫ్యూచర్ అంటూ నినదిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. సమావేశంలో చాలా మంది కార్పొరేటర్లు, సీనియర్లు తమ పార్టీలోకి అభినవ్ ను ఘనంగా ఆహ్వానిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన యువ సైన్యానికి, బిజెపి కుటుంబానికి, దాస్యం కుటుంబ అభిమానులకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, బిజెపి సీనియర్ నాయకులు మార్తినేని ధర్మారావు, మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, గుండెటి విజయ రామరావు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, పెసరు విజయ్ చంద్ రెడ్డి, డా.కాళిప్రసాద్, కార్పొరేటర్లు చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి, శివ కుమార్, రావుల కోమల కిషన్, జలగం అనిత రంజిత్, బైరి శ్రావణ్, బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కిరణ్, సిద్దం నరేష్, యువత, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# వెంకంపాహాడ్‌లో చేతిపంపు బాగుచేసేది ఎన్నడో ?

**- గతంలో ఎన్నిసార్లు చెప్పినా మరమత్తులకు నోచుకోలేదు - ఆలసత్వం వహిస్తినరు - మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు**



**మరిపెడ, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మరిపెడ పల్లె ప్రజల దాహాన్ని తీర్చే చేతి పంపు మండలం లోని వెంకంపాహడ్ గ్రామంలో ఎస్సీ కాలనీ నిరుపయోగంగా మారిది గత కొన్నేళ్లుగా చేతిపంపు పాడైపోయి మరమత్తులకు నోచుకోకపోవడంతో అలంకారప్రాయంగా మిగిలాయి దీంతో వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో తాగునీరు సమస్య తలకెత్తి అవకాశం ఉంది మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఒక దాహం తీర్చేది మాత్రం చేతిపంపులే కొంతకాలంగా చిన్న చిన్న రిపేర్లను కూడా పట్టించకపోవడంతో గ్రామం లోని చేతిపంపు తుప్పు పట్టి పనికిరాకుండా పోతున్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని పాడైపోయిన చేతిపంపును మరమ్మత్తులు చేయిస్తే కొంతవరకు నీటి సమస్యను అధిగమించవచ్చు గ్రామంలో తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు మిషన్ భగీరథ నీటి కంటే చేతి పంపు నీళ్లే సురక్షితమని గ్రామ ప్రజలు చెబుతున్నారు కొన్ని ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా రానప్పుడు నీటి తిప్పలు తప్పడం లేదని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో పాడైపోయి నిరుపయోగంగా ఉన్న చేతి పంపును మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తెచ్చి నీటి ఎద్దడి సమస్య లేకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# బాలలను సంరక్షించి, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి 15(పిసిడబ్ల్యూ న్యూస్):** బాలల హక్కులు,సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారిని సంరక్షించి, ప్రయోజకులు అయ్యేలా తీర్చిదిద్దాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం బాలల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల చట్టాల అమలు వంటి అంశాల్లో తీసుకొంటున్న చర్యలపై కలెక్టరేట్ చాంబర్‌లో చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యుసీ) కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గత మూడు నెలల కాలంలో ఐదు చైల్డ్ వెల్ఫేర్ కమిటీల ద్వారా 88 మంది బాలలకు రక్షణ కల్పించడం జరిగిందన్నారు. వీరికి పూర్తిస్థాయిలో సంరక్షణ అందించి ప్రయోజకులను చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.బాలల భద్రత శ్రేయస్సుకు సంబంధించి ప్రభావితం చేసే సమస్యలపై కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలని, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బాలల గృహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించాలన్నారు.పిల్లల సంరక్షణ,రక్షణ చట్టంలో పొందుపరిచిన బాలల హక్కులను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా చూసుకోవాలని, ఓపెన్ షెల్టర్స్‌లో ఆశ్రయం పొందుతున్న వీధి బాలల వివరాలను సేకరించి, పూర్తిస్థాయి విచారణ జరిపిన అనంతరం తల్లిదండ్రులు, సంరక్షకులకు అప్పగించాలని, ఎవరూ ముందుకురాని అనాథలను బాలల గృహాలలో పూర్తి సంరక్షణ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో నిర్వహిస్తున్న చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ల కార్యకలాపాల వివరాలు ప్రతి 15 రోజులకు ఒకసారి నివేదికలు పంపాలని, చైల్డ్ కేర్ ప్రొటెక్షన్ కమిటీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.శారద,కమిటీ నెంబర్లు బి రామలీల, డాక్టర్ ఏ మధు,సంపత్,సుజాత, షాహిదా బేగం,డిస్ట్రిక్ట్ చైల్డ్ ఆఫీసర్ డి.రాజు,లీగల్ ఆఫీసర్ సురేష్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కో–ఆర్డినేటర్ కే.శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరు కళ్యాణ్ రెడ్డి కృషితో రోడ్డు శంకుస్థాపన






**నెల్లూరు జిల్లా, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** దువ్వూరు కళ్యాణ్ రెడ్డి కృషితో మైపాడు రోడ్డుకు మహర్దశ పట్టిందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం డేవిస్ పేట యాగర్ల సెంటర్ వద్ద మైపాడు నూతన రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, నగర మేయర్ స్రవంతి తో కలిసి ఆయన శంకుస్థాపన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజల ఎన్నో సంవత్సరాల కల దువ్వూరు కళ్యాణ్ రెడ్డి కృషితో నేటికీ నెరవేరిందిన్నారు. 48 కోట్ల కేంద్ర ప్రభుత్వం నిధులతో 46 అడుగుల వెడల్పుతో రోడ్డు మార్గం ఏర్పడడం ద్వారా మండలంలోని రోడ్డుకు విరువైపులా ఉన్న భూమి ధరలు పెరుగుతాయన్నారు. రోడ్డు విస్తీర్ణ పనులకు కళ్యాణ్ రెడ్డి కృషితో పాటు డి ఆర్ డి ఓ గుండ్ర సతీష్ రెడ్డి సాహకారం ఉందన్నారు .ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి కృషితో కేంద్రం తన శ్రమతో రోడ్డు మార్గ విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కోవూరు నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షులు రంజిత్ కుమార్ రెడ్డి ,కోడూరు కమలాకర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి ,ఏపీ డీఎల్ఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ ,జడ్పీ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, పలు శాఖల అధికారులు, వివిధ గ్రామాల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ను కలిసిన ఏసిపిలు



**హనుమకొండ జిల్లా స్టాపర్,ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ ఉత్వర్వుల మేరకు ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలొని వివిధ డివిజన్లల్లో నూతన ంగా బాధ్యతలు చేపట్టిన నూతన ఏసిపిలు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ను కలుసుకోని పుష్పాగు చ్ఛాలను అందజేసారు. పోలీస్ కమిషనర్‌ను కల్సిన వారిలో కాజీపేట, నర్సంపేట, జనగాం,వర్ధన్నపేట, మామూనూర్ ఏసిపిలు తిరుమల్, కిరణ్‌కుమార్, దామో దర్ రెడ్డి, నర్సయ్య, సతీష్ బాబు వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నిబద్దతతో పనిచేస్తూ బాధితులకు సత్వర న్యాయం అందే విధంగా సేవలందించాలని, నిరంతరం తన పరిధిలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పనతీరుపై పర్యవేక్షణ వుండాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# పరకాల నూతన ఎంపీడీవోగా పెద్ద ఆంజనేయులు



**పరకాల, ఫిబ్రవరి 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండల నూతన మండల ప్రజా పరిషత్ అధికారిగా గురువారం పెద్ది ఆంజనేయులు బాధ్యతలు చేపట్టగా ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన అనిత ములుగు జిల్లా కు బదిలీపై వెళ్లగా భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం ఎంపీడీవో గా విధులు నిర్వర్తిస్తూ పరకాల కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధుల ,అధికారుల సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికై అభివృద్ధికి పాటుపడతానని ,విధుల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానని తెలిపారు. బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించినప్పుడే అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**గీసుగొండ, ఫిబ్రవరి15 (పిసిడబ్ల్యూ న్యూస్):** గీసుగొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన చాపర్తి కుమారస్వామికి గత 20 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరుగగా విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డి, కొమ్ము శ్రీకాంత్, కందికొండ రాజు,మాదాసి రాంబాబు, తోట కమలాకర్, ఏంబాడీ రాజకుమార్, యోగేందర్, ఉదయ్, కనుకయ్య, చాపర్తి రాజు, సూరయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన రైతు సోదరులు

**- పిఎసిఎస్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్**



**ఆత్మకూర్, ఫిబ్రవరి15 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర గ్యారెంటీ కల్పిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇవ్వడం జరిగి ంది. దీనికి దేశవ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఆత్మకూర్ కిసాన్ మండల అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాహుల్ గాంధీకి, రాష్ట్ర ముఖ్యమంత్రికి రైతు సోదరులు క్షీరాభిషేకం చేయడం జరిగింది. స్వీట్లు పంచడం జరిగింది రేవూరి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.... రాబోయే పార్లమెంట్ ఎలక్షన్‌లో రైతు సోదరు లందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ అంజలి రమేష్. పెరుమండ్ల శ్రీనివాస్,రేవురి గిరిధర్ రెడ్డి, రైతు సోదరులు ఎర్ర తిరుపతిరెడ్డి,ఎండి మహమ్మద్,గంటా రాజిరెడ్డి, ఏరుకొండ రంజిత్, శ్రీశైలం,రాకేష్,సిరపుర వేణు,సదయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తి సిఐను కలిసిన పిసిడబ్ల్యు ప్రతినిధి సందెల రాజు



**హసన్‌పర్తి, ఫిబ్రవరి15 (పిసిడబ్ల్యూ న్యూస్):** నూతనంగా హసన్ పర్తి పోలీస్ సి ఐ గా భాద్యతలు స్వీకరించిన సురేష్‌ను పిసిడబ్ల్యు న్యూస్ ప్రతినిధి సందెల రాజు గురువారం పోలీస్ స్టేషన్లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సిఐ సురేష్ మాట్లాడుతు నిష్పక్ష పాతంగా ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టులు శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రమాదాల నివారణకు పోలీసులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు పోలిసులు ఎల్లపుడూ ప్రజల రక్షణ కోసం పనిచేస్తారని తెలిపారు నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించేందుకు జర్నలిస్టులు కృషి చేయాలన్నారు.

# ఎంపీడీవోను కలిసిన గ్రామ ప్రజలు

**గంగాధర, ఫిబ్రవరి15 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గంగాధర లో నూతనంగా వచ్చిన ఎంపీడీవో దమ్మటి రాము కు మర్యాదపూర్వకంగా కలిసినా గ్రామ ప్రజలు పడాల రాజన్న,పొన్నం వెంకటేశం, అమరశెట్టి రామచంద్రం, జంగిలి రాము, గంగాధర్ రాము, మైదం కిషన్,తాళ్ల అంజయ్య, వేముల రాములు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

